## కన్నులపండువగా శివపార్వతుల కల్యాణం

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



సూళ్లూరుపేటలోని శ్రీనాగేశ్వరస్వామి దేవస్థానంలో శివపార్వతుల కల్యాణాన్ని సోమవారం రాత్రి కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఛైర్మన్ తాటిపర్తి ఆదినారాయణరెడ్డి దంపతుల సారథ్యంలో వారి స్వగృహం నుంచి మేళతాళాలతో ప్రత్యేకంగా సారెను తీసుకొచ్చి శివపార్వతులకు సమర్పించారు. ఈ సందర్భంగా శివపార్వతులకు దేవస్థానం ప్రధాన అర్చకులు పేటేటి సునీల్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఎదురుకోలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మన్నారుపోలూరులోని కల్యాణ మహేశ్వరస్వామి దేవస్థానంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, కళత్తూరు శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




## కన్నులపండువగా ఆదిదేవుని కల్యాణం

తిరుపతి,ఫిబ్రవరి 16ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినం ముగిసిన మరుసటిరోజు సోమవారం సాయంత్రం ఆదిదేవులు కపిలేశ్వరుడు కామాక్షిమాత కల్యాణోత్సవం కన్నులపండువగా జరిగింది. ఆలయ అర్చకులు కల్యాణమండపంలో ప్రత్యేక వేదికపై స్వామి అమ్మవార్లను కొలువుదీర్చారు. ,వేదపండితులు వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా కపిలేశ్వరస్వామి కల్యాణ ఘట్టాన్ని జరిపించారు. గృహస్థభక్తులు హాజరై స్వామివారి ఆశీస్సులందుకున్నారు. కార్యక్రమంలో టిటిడి జెఈఓలు వీరబ్రహ్మం,డాక్టర్ శరత్, సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, గృహస్థులు పాల్గొన్నారు.

# తెప్పల్లో విభూదీశుడు



(శ్రీకాళహస్తి, ప్రభాతవార్త)

భక్తవత్సులని తెప్పోత్సవం సోమవారం రాత్రి కన్నుల పండువగా సాగింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాత్రి ఇక్కడి నారదపుష్కరిణిలో భోళాశంకరుడు దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారితో కలిసి తెప్పోత్సవంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం వరకు పురవీధుల్లో రథోత్సవంలో పాల్గొన్న స్వామిఅమ్మవార్లను ఆలయంలోని అలంకార మండపంలో ప్రతిష్టించారు. రాత్రి తెప్పోత్సవానికి రాజేష్‌గురుకుల్ వారి సహచరులు ముస్తాబు చేసి బోయిల మోతతో నారదపుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. అక్కడ తెప్పల్లో స్వామిఅమ్మవార్లను ప్రతిష్టించారు. ఆలయ అర్చకుల్లో ఒకరైన డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ హారతులివ్వగా వేదపండితులు వేదమంత్రాలను ఘోషిస్తుండగా కైలాసనాథుడు సోమస్కందమూర్తిగా తెప్పల్లో విహరించగా, జ్ఞానప్రసూనాంబ అమ్మవారు మరో తెప్పల్లో ఐదు సార్లు ప్రదక్షిణలు చేశారు. ఉభయ దారులు ఏర్పేడు మండలం మాధవమాల గ్రామానికి చెందిన కె.రామచంద్రారెడ్డి,జూలుగంటి సత్యనారాయనశెట్టి మురళి మోహన్ గుప్తా, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

**కిటకిటలాడిన భక్తజనం:**

ఆదివారం దేవస్థానం అధికారులకు అంచనాలకు మించి భక్తులు తెప్పోత్సవాల్లో హాజరయ్యారు. సెక్యూరిటీ సిబ్బంది ఎంతో పకడ్బందీగా చేపట్టారు. అంతేకాక పోలీసులు కూడా గట్టి భద్రత ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఇఓటు పిఏ పర్యవేక్షించగా, వ్యాఖ్యాతగా స్వర్ణమూర్తి వ్యవహరించారు.

# హర హర మహాదేవ శంభోశంకర - జై కాళి, జైభద్రకాళి

## కదలిన గౌరీ శంకరుల రథాలు

(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)

'కైలాస వాసీ భగవాన్ శ్రీకాళహస్తీశ్వరవః కరోతు నిత్యకళ్యాణం కరుణా వరుణాలయః', హర హర మహాదేవ శంభోశంకర,'జై కాళి, జై జై భద్రకాళి' అంటూ గౌరీ శంకరుల రథాలు పురవీధుల్లో ఊరేగాయి.సోమవారం శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగుమాడా వీధుల్లో సుమారు మూడు లక్షల మంది వరకు కైలాసనాధుని రథోత్సవంలో పాల్గొన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా రథోత్సవానికి వచ్చిన జనం రాత్రి తెప్పోత్సవం వరకు నిరీక్షించటం కనబడింది. మహాశివరాత్రి జనజాగరణ ఆదివారం, రథోత్సవం సోమవారం రావటంతో జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. ఉత్సవాల్లో యువత అధికంగా కనబడ్డారు. మహాశివరాత్రి జన జాగరణకు వచ్చిన పల్లెల్లోని జనం రథోత్సవం వరకు స్వామి అమ్మవార్ల సేవలో గడిపారు. ఉదయం స్వామి అమ్మవార్లను 11 గంటలకు ముందే ఆలయం నుంచి బయటికి తెచ్చారు. ఆలంకార మండపంలో స్వామి అమ్మవార్లకు నాటి రాజులు బహూకరించిన ఏడువారాల నగలు ప్రత్యేకాకర్షణగా మారింది. అలంకార గురుకుల్ ముస్తాబు చేసారు. ఇక పూల ముస్తాబు సరేసరి. ఇక్కడి ఆలయంలో సోమాస్కందమూర్తిగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు 38 అడుగు పెద్ద రథంలో, జ్ఞానప్రసూనాంబగా వెలసిన దేవేరి 36అడుగుల చిన్నరథంలో ప్రతిష్టించారు.

**అలంకార మండపంలో ప్రత్యేకాలంకారం**

ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత నందిసేవలో పాల్గొన్న స్వామి అమ్మవార్లను సోమవారం ఉదయం లింగోద్భవ అభిషేకం అనంతరం ప్రకటించిన వేళ ప్రకారం ఉదయం పదిగంటలకే ముస్తాబు చేసారు.దేవాలయంలో ప్రదక్షిణలు జరిపిన తరువాత శాస్త్రోక్తంగా పాతాళవినాయక ఆలయం ఎదురుగా ఉన్న



శివయ్యగోపురం గుండా రాజగోపురం నుంచి నిప్పాళ, మురారి వారి మండపం వద్దకు తీసుకొచ్చారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు,వివిధ నాట్యాలు చేసే బృందాలు, భారీ ఎత్తున



భక్తులకు కనువిందుచేసే అంశాలతో ముందుకు సాగారు.మండపాల వద్ద వేదపండితులు వేదమంత్రాలను పఠిస్తుండగా ఆలయప్రధార్చకులు డాక్టర్ ఎస్ఎంకె స్వామి నాధన్ గురుకుల్ హోమం పెట్టి పూజలు జరిపి సంకల్పం చేసారు.ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు గాజుల సత్యనారాయణ,శ్రీమతి సరస్వతి,గాజుల మోహన్‌కుమార్,స్రవంతి,గాజుల చంద్రకాంత్, కల్పన కుటుంబసభ్యులు సంకల్పం చేయగా అలాగే అదిధులు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి దంపతులు ఛైర్మెన్ కొట్టె సాయి ప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులతో సంకల్పం చేసి పూజలు జరిపారు. తెలుగుదేశం నాయకులు హాజరయ్యారు.

శాస్త్రోక్త పూజలు - సాగిన గౌరీశంకరుల రథాలు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించబడుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆరవ రోజు సోమవారం రథోత్సవం ఘనంగా విజయవంతంగా సాగింది.నిప్పాళ మండపం వద్ద శాస్త్రోకంగా పూజలు జరిపి పన్నెండు గంటలకు సోమాస్కందమూర్తిని రథంలో ప్రతిష్టించారు. అనంతరం రథాన్ని లాగే పర్యవేక్షణబాధ్యతను చేపట్టిన నిర్వాహాకుడు నిమ్మకాయమీద కర్పూరం ఏర్పాటు చేసి దిష్టి తీసారు.అనంతరం నాయకులు అధికారులు అంగరంగ వైభవంగా స్వామి రథాన్ని కదలించారు. అలాగే అమ్మవారి రథాన్ని కూడా కదిలించారు ఈ కార యక్రమాల్లో ఇఓ ఇఓ డి.బాపిరెడ్డి ఇఇ శ్రీనివాసులురెడ్డి, ఆలయాల ఇన్‌చార్జి వెంకటస్వామి నాగభూషణం,ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, పర్యవేక్షించారు.

# కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలలో 'చక్రస్నానం'

## వైభవంగా "స్నపన తిరుమంజనం" పుష్కరిణీ స్నానానికి పోటెత్తిన భక్త జనం





చంద్రగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలలో అంతిమఘట్టం చక్రస్నానం వైభవోపేతంగా జరిగింది. సోమవారం శ్రీదేవి భూదేవి సమేత స్వామివారి ఉత్సవమూర్తులను వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించారు. ఉదయం 6.30 గంటల నుండి 7.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించారు. తదుపరి 9.55 గంటల నుండి 10.15 గంటల వరకు శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వార్లకు, సుదర్శన చక్రత్తాళ్వార్లకు ఆగమోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. చక్రస్నానం (అవభృథం)లో శ్రీవారి సుదర్శన చక్రంకు (చక్రత్తాళ్వార్‌కు) పుష్కరిణిలో స్నానం నిర్వహించే ముందు శ్రీదేవీ భూదేవీ సమేత స్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. సుదర్శన చక్రాన్ని పవిత్ర పుష్కరిణీ జలాల్లో ముంచి స్నానం చేయించారు. తదుపరి సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల మధ్యన ఆలయ ఆవరణలో ధ్వజా అవరోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఎంఎల్ఏ పులివర్తి నాని, పులివర్తి సుధారెడ్డి దంపతులు, ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాథ్, సూపరింటెండెంట్స్ వల్లంశెట్టి రమేష్‌బాబు, రాజ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ డి.మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, ఆలయ కంకణ భట్టార్ బాలాజీ రంగకుమార్, ప్రధాన అర్చకులు పార్థసారధి, నారాయణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

**కన్నుల పండువగా ఆదిదంపతుల కళ్యాణోత్సవం**

**వైభవంగా లింగోద్భవ అభిషేకం**

ముక్కోటి అగస్తేశ్వర స్వామివారి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలలో సోమవారం శ్రీఅగస్త్యేశ్వర స్వామి వారు ఆనందవల్లీ వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. తొండవాడ గ్రామంలోని స్వర్ణముఖీ నదీతీరాన వెలసియున్న శ్రీ ఆనందవల్లీ సమేత అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను ఆలయ ధర్మకర్త మొగిలి ఇందు మౌళి రెడ్డి వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వేకువజామున 12.30 గంటలకు ఆలయ అర్చకులు లింగోద్భవ అభిషేకం, 2.00 గంటలకు సర్వదర్శనం, 9 గంటలకు శ్రీదక్షిణామూర్తి స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ఊంజల్ సేవ, ధీపారాధనలు, శ్రీఆనందవల్లీ అగస్త్యేశ్వర స్వామి ఆదిదంపతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా జరిపించారు.

## అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి : కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీ దారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిరక్ష ్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. అర్జీలపై నిరక్ష ్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు స్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు దేవేందర్ రెడ్డి, శివ శంకర్ నాయక్, రోజ్మాండ్ లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

## సమస్యలకు నాణ్యమైన పరిష్కారం : జెసి రాజేంద్రన్

చిత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



ప్రజల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నూతన సమావేశ హాలులో సోమవారం జాయింట్ కలెక్టర్ ఎ.రాజేంద్రన్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరై ప్రజల నుండి సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడువు ముగిసేలోపు సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. ఎక్కడా ఎలాంటి జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు సమస్యలపై అందిన అర్జీలను పరిష్కరించాలని ఇందులో ఎలాంటి ఆలసత్వం వుండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ.రాజేంద్రన్‌తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడెల్, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, డిప్యుటీ కలెక్టర్లు కరుణకుమారి, విజయలక్ష్మి, అనుపమలు, చిత్తూరు అర్డీఓ శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు.

## రావణబ్రహ్మ వాహనంపై విహరించిన మొగిలీశ్వరుడు

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం రావణబ్రహ్మ వాహనంపై మొగిలీ శ్వరుడు విహరించాడు. అంతకు ముందు ఆలయ అర్చకులు మూల విరాట్ స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ పుష్పాలతో అలంకరించిన రావణ బ్రహ్మ వాహనంపై స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను వుంచి పురవీధుల్లో ఊరేగింపు చేపట్టారు. ఉభయదారులుగా బెంగళూరు నగరానికి చెందిన సుధారాణి, వెంకటరెడ్డిలు వ్యవహరించారు. ఇందులో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎంబి విజయ కుమార్, ఇఓ మునిరాజులు, పరిసర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. రాత్రి 12 గంటలకు లింగోద్భ అభిషేక పూజలు అర్చకులు నిర్వహించారు.

## 20నుండి పుష్కరిణిలో స్నానాలు రద్దు

### -మార్చి 3న కుమార ధార తీర్థ ముక్కోటికి సకల ఏర్పాట్లు

### -టిటిడి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి



తిరుమల,ఫిబ్రవరి 16ప్రభాతవార్తప్రతినిధి:

తిరుమలేశుని తెప్పోత్సవాలు ఆరంభానికి ముందే ఈనెల 20వతేదీ నుండి మార్చి 3వ తేదీ వరకు స్వామిపుష్కరిణిలో భక్తులకు స్నా నాలు రద్దుచేయడం జరిగిందని టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి టిటిడికి సహకరించాలన్నారు. మార్చి 3వతేదీ జరగనున్న కుమారధార తీర్థ ముక్కోటికి ఉదయం 5 నుండి 10 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తామన్నారు. ఆ రోజు చంద్ర గ్రహణం కారణంగా ఉదయం 9 గంటల పైన భక్తులకు అన్న ప్రసాదాల పంపిణీ ఉండదని, భక్తులు తమ ప్రణాళికలను రూపొం దించుకుని తిరుమలకు రావాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. 26నుండి జరిగే తిరుమ లేశుని తెప్పోత్సవాలపై అదనపు ఈవో వెంకయ్య చౌదరి పద్మావతి అతిథి భవనంలోని సుధర్మ సమావేశ మందిరంలో సోమవారంఅధికారులతో సమావేశం నిర్వహించారు. తెప్పో త్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.40 వేల పులిహోర ప్యాకెట్ల పంపిణీకి ఏర్పాట్లు చేయాలన్నారు. డిప్యూటీఈఓలు లోకనాథం,భాస్కర్ సోమ న్నారా యణ, సువర్ణమ్మ, ఇఇలు శ్రీనివాసరావు,సుధాకర్, విఎస్ఓ సురేంద్ర,సిపిఆర్ఓ డాక్టర్ తలారిరవి పాల్గొన్నారు.



## తలలపై పగిలిన టెంకాయలు - కురబ దేవతలకు పూజలు !!

తకుప్పం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండలంలోని సదుమూరు పంచాయతీ హనుమన్న కొటాలు గ్రామంలో కురబ కులస్తుల అధ్వర్యంలో గ్రామంలో వెలసిన కురబ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పండగ సందర్భంగా గ్రామంలోని శ్రీహనుమంతరాయస్వామి, శ్రీ సిద్ధేశ్వరస్వామి, కుందాని లక్కమ్మ, శ్రీబీరేశ్వరస్వామి తదితర దేవతలకు పూజలు జరిపారు. అనంతరం సాయంత్రం మొక్కులు కలిగిన భక్తులు తలలపై టెంకాయలు పగలగొట్టుకుని భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి పిసి సాంబశివం, కడ సభ్యుడు రామచంద్ర, తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజు, నేతలు విభూషణ్, లీలా వెంకటేష్, కృష్ణమూర్తి, రమేష్, దాము, గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి

చిత్తూరుహెల్త్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



జిల్లా కేంద్రం చిత్తూరులో సోమవారం శ్రీకృష్ణదేవ రాయల 556వ జయంతి ఉత్సవాలను చిత్తూరు శ్రీకృష్ణదేవరాయల బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయల బలిజ సేవా సంఘం అధ్యక్షులు అప్పోజి మహేశ్వర నాయుడు, చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డిలు గంగినేని చెరువు ఆవరణలో వున్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి, రాష్ట్ర మొదలియార్ సంఘ అధ్యక్షులు జ్ఞాన జగదీష్‌లు హాజరై బలిజ కులస్తులను కలిసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ సలహాదారులు గ్రానైట్ రవి, ఉపాధ్యక్షులు ఎంవి రమణ, నాయకులు మురుగేషన్, ఘంటసాల రవి, మధుసూధన్‌రాయల్, చిత్తూరు రూరల్ ఎంపిటిసీ జయరాం, పెద్దిశెట్టిపల్లి సర్పంచ్ జైపాల్, తోటపాళ్యం శేఖర్, కాజూరు సుబ్బుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మొగిలీశ్వరుడికి రూ.5 లక్షలు ఆదాయం

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



స్వయంభూ శ్రీ మొగిలీశ్వరాలయానికి వివిధ సేవలు, తాత్కాలిక హుండీ లెక్కింపు ద్వారా 5 లక్షల రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారిణి శ్వేత తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా స్వామి, అమ్మవార్ల ఆలయాల వద్ద తాత్కాలికంగా హుండీలు ఏర్పాటు చేశారు. ఈ హుండీల లెక్కింపు సోమవారం ఆలయ ఆవరణలో చేపట్టగా రూ.1.57 లక్షలు సమకూరినట్లు ఆమె తెలిపారు. అలాగే శివరాత్రి రోజు తలనీలాలు, ప్రత్యేక దర్శన టిక్కెట్ల ద్వారా ఆలయానికి రూ.3.11 లక్షలు ఆదాయం సమకూరిందని ఆమె తెలిపారు. అలాగే అన్నదానంకు రూ.40 వేలు విరాళం వచ్చిందని చెప్పారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఎంబి విజయకుమార్, ఆలయ సిబ్బంది, ఎంబి దానేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశీలించి సమస్యలను పరిష్కరించండి

– మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్



చిత్తూరుహెల్త్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: ప్రజల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సమస్యలపై అందిన అర్జీలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం కమీషనర్ నరసింహప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర పరిధిలోని ప్రజల నుండి సమస్యలపై 9 అర్జీలు అందాయి. వీటిలో టౌన్ ప్లానింగ్ 3, టిడ్కో 2, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం 2, పెన్షన్‌లపై 2 సమస్యలు అందాయి. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, మున్సిపల్ ఇంజనీర్ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలకు ఆలసత్వం లేకుండా పరిష్కారం

చిత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



ప్రజల నుండి పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి సమస్యలపై అందిన అర్జీలను ఆలసత్వం లేకుండా క్షే తస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎస్పీ తుషార్ డూడి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ తుషార్ డూడి పోలీసు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తుషార్ డూడితో పాటు ఆపరేషన్స్ ఎఎస్పీ, ఇన్‌ఛార్జీ అడ్మిన్ ఎఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి తరితంగా విచారించి బాధితులకు న్యాయం చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 36 ఫిర్యాదులు అందగా అందులో అత్యధికంగా భూతగాదాలకు సంబంధించి 17, ఆర్థిక లావాదేవిలు 6, ఆస్తి తగాదాలు 6, కుటుంబ తగాదాలు 3, చీటింగ్ 2, దొంగతనాలు 2 వున్నాయి.

# స్వర్ణ గ్రామం లక్ష్యాలకు వేగం

## – గాంధీపురం పంచాయతీలో అధికారుల క్షేత్ర పరిశీలన....

**తిరుపతి రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:**



తిరుపతి రూరల్ మండల పరిధిలోని గాంధీపురం గ్రామపంచాయతీలో జిల్లా స్వర్ణ గ్రామ/స్వర్ణ వార్డ్ అధికారి జి.వి. నారాయణ రెడ్డి క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. గ్రామ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షిస్తూ పంచాయతీ అభివృద్ధి అధికారులతో విస్తృతంగా చర్చించారు. ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న ....యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, అక్షరాంధ్ర, సిటిజన్ ఈకేవైసీ మరియు ఇంటి పన్ను వసూళ్ల....పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ఈ నెల 20లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అలాగే అక్షరాంధ్ర వాలంటరీ రిజిస్ట్రేషన్ వెంటనే నమోదు చేసి పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఇంటి పన్నుల విషయంలో ప్రజలకు కీలక సూచనలు చేశారు. నగదు రూపంలో చెల్లింపులు చేయకూడదని, కేవలం ఆన్‌లైన్ లేదా ఫోన్‌పే ద్వారా మాత్రమే పన్ను చెల్లించాలని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా చెల్లించిన వారికి రసీదు కూడా డిజిటల్ రూపంలోనే అందుబాటులో ఉంటుందని వివరించారు. శ్రీనగర్ కాలనీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని ఈకేవైసీ పూర్తి చేసుకోవాలని, సర్వేలో సరైన సమాచారం ఇవ్వాలని సూచించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పనులను తనిఖీ చేసి సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయాలని మీడియా, పత్రికల ద్వారా ప్రజలకు సమాచారం చేరవేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల శీబీజీజూ డిప్యూటీ ఎంపీడీఓ పి.మణి, పంచాయతీ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శి లతశ్రీ సిబ్బంది పాల్గొన్నారు.

## 18న కల్యాణ వెంకటరమణ స్వామి మహా కుంభాభిషేకం

పలమనేరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

పలమనేరు పట్టణంలో గంగమ్మగుడి వీధిలో వెలసిన కల్యాణ వెంకటరమణస్వామి వారి మహాకుంభాభిషేకం ఈ నెల 18 నుండి 20 వరకు మూడు రోజుల పాటు వైభవంగా జరుగుతుందని నిర్వాహకులు ఆలయ అర్చకం రమేష్‌బాబు, అర్చకం పార్థసారధి తెలిపారు. స్వామి వారి ఆలయ పునర్నిర్మాణం, జీర్ణోద్ధరణ, నూతన విమాన గోపురం, రాజగోపుర పర్ణకలాపం పూర్తి కావడడంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాల్గుణ శుద్ధ తదియ శుక్రవారం ఉదయం 9.45గంటల నుండి 10.25 గంటల లోపు శుభ మేషలగ్నమందు మహాకుంభాభిషేకం, మహాసంప్రోక్షణ ఉంటుందని వివరించారు. ఆగమ శాస్త్ర ప్రకారం కీలపట్ల కోనేటిరాయ స్వామి వారి ప్రధాన అర్చకులు శ్రీ ఖాద్రి నరసింహాచార్యులు ఆధ్వర్యంలోఈకార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

## కమనీయం లింగోద్భవ దర్శనం

చౌడేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



కీటాహ తంగాః మశకాశ్చ వృక్షాః పతంగాః జలే స్థలేయే నివసంతి జీవాః అంటూ వేద పండితులు స్వామివారిని ఆరాధించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్థానిక మృత్యుంజయేశ్వరాలయంలో విశేష భక్తుల సమక్షం నందు అర్థరాత్రి 2వ జాము అభిషేకం లింగోద్భవ కార్యక్రమాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించారు. అభిషేక ప్రియుడు, ప్రకృతే తానైన శివయ్యకు వివిధ రకాల జలాలు, ఫలాలతో అభిషేకించారు. జాగారణలో వున్న భక్తులు లింగోద్భవ మూర్తిని చూసి తరించారు. అదే విధంగా చిన్నకొండామర్రి విశాలాక్షీ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో ఆలయ నిర్మాణదాత మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అగ్నిగుండ ప్రవేశం భక్తులను ఆకట్టుకొంది. పుదిపట్ల పంచలింగేశ్వరస్వామిని ముత్యాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

## గంగమ్మ సేవలో తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి

బోయకొండ(చౌడేపల్లి), ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మను తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి దర్శించుకొన్నారు. అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేకించిన మండపంలో వేదాశీర్వాదం,అమ్మవారి చిత్రపటమందించి ఘనంగా సన్మానించారు. వైకాపా నాయకులు లడ్డు రమణ, అనుప్రియ, కరణంవారిపల్లి గిరి, సోనీ, వెంకట్రెడ్డి, డిష్‌సూరీ, ఆలయ అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రులపై నమ్మకం కోసమే ఎన్‌క్యూఎఎస్ ఉద్దేశ్యం

చౌడేపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచి, మెరుగైన ఆరోగ్య సేవలందించడమే జాతీయ నాణ్యతా ప్రమాణాలు(ఎన్‌క్యూఎఎస్) ముఖ్య ఉద్దేశ్యమని కార్యక్రమాధికారి డాక్టర్ నిరంజన్ అన్నారు. మండలంలోని పంచాయతీ కేంద్రం చారాలలో గల విలేజ్‌క్లినిక్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎన్‌క్యూఎఎస్ బృందం(ఢిల్లీ) పర్యవేక్షించింది. ఆసుపత్రి లో రోగులకు మౌలిక సదుపాయాలు, భద్రత, సేవల్లో నాణ్యత వంటివి పరిశీలించారు. భారత ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. సేవలందిస్తున్న ప్రతి రికార్డును క్షుణ్ణంగా పరిశీలించారు. అదే విధంగా వైద్య విధానాలపై రోగులను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం కార్యక్రమం యొక్క ఉద్దేశాలను వివరించారు. మండల వైద్యాధికారిణి మోనా, సమూహ ప్రతినిధులు డాక్టర్ సస్వతి, డాక్టర్ సాధనాసింగ్, ఎంఎల్‌పిహెచ్ఓ నీరజ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి ఎంపీ, ఎమ్మెల్యే అండ

– మృతుడి భార్యకు రూ.4 లక్షలు అందించిన ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే మురళీమోహన్



***చిత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:*** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త దినకర్ కుటుంబానికి ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు అండగా నిలిచారు. పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం నలగాంపల్లి పంచాయతీ నలగాంపల్లి గ్రామంకు చెందిన దినకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అప్పుడు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌తో పాటు తెలుగుదేశం సీనియర్ నేత జయప్రకాష్, బంగారుపాళ్యం మండల దేశం అధ్యక్షులు ధరణిప్రసాద్‌లు దినకర్ కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు మృతి చెందిన పార్టీ కార్యకర్త దినకర్ భార్య బిందు, దినకర్ పిల్లలు, కుటుంబ సభ్యులకు 4 లక్షల రూపాయల నగదును అందజేశారు. కష్టాల్లో వున్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడంతో మృతుడు దినకర్ భార్య బిందు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

– నేడు పిల్లల నుండి పెద్దల వరకు ఉచితంగా అల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**చిత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పిల్లల నుండి పెద్దల వరకు ఉచితంగా అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా 1-19 సంవత్సరాల పిల్లలు, యువత 3,62,535 మంది వున్నారు. ఇందులో 1-5 సంవత్సరాల మధ్యలోపు పిల్లలు 77.318 మంది వున్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేలు పాఠశాలలు, కళాశాలల్లో 2,84,060 మంది విద్యార్థులు చదువుతుండగా 1,157 మంది బడి బయట వున్నారు. వీరందరికి మంగళవారం అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నారు. 1-2 సంవత్సరాల మధ్య వున్న పిల్లలకు 1/2 అల్బెండజోల్ మాత్రను పొడి చేసి నీటిలో కలిపి మింగించాలి. అలాగే 4-19వత్సరాల మధ్య వున్న పిల్లలకు మాత్రను చప్పరించి మింగించాలి. నులిపురుగుల వల్ల రక్తహీనత, శారీరక ఎదుగుదల లోపం, కడుపునొప్పి, బలహీనత, ఆకలి లేకపోవడం, విరేచనాలు తదితరాలు వస్తాయి. అల్బెండజోల్ మాత్రలతో రక్తహీనత నియంత్రణతో పాటు మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు వున్నాయి.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## సిఎం దూర దృష్టికి నిదర్శనం 2026-27 బడ్జెట్

– ఎంపీ దగ్గుమళ్ళ, జిల్లా 'దేశం' అధ్యక్షులు షణ్ముగంరెడ్డిలు

చిత్తూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ సిఎం నారా చంద్రబాబునాయుడు దూర దృష్టికి నిదర్శనంగా నిలిచిందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగంరెడ్డిలు అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగంరెడ్డిలు మాట్లాడుతూ ఈ బడ్జెట్‌తో నవ్యాంధ్ర సాధనకు ఊతం ఇవ్వడంతో పాటు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంను జోడెద్దుల బండిలా పరుగులు పెట్టించనుందన్నారు. రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధితో పాటు సామాన్యుల అవసరాలను తీర్చడానికి దోహదం చేస్తుందన్నారు. ఇది ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా నిలవడంతో పాటు వ్యవసాయ రంగంకు ఊతమివ్వనుందన్నారు. బడ్జెట్‌లో రాజధాని అమరావతి నిర్మాణానికి 6 వేల కోట్లు, విద్యుత్ రంగానికి 13,934 కోట్లు, రోడ్లు, పోర్టులు, విమానాశ్రయాలకు 13,546 కోట్లు, విజిజీ రామ్‌జీకి రూ.8,365 కోట్లు, ఇళ్ళ నిర్మాణానికి రూ.5,451 కోట్లు కేటాయించడం ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపిస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి సునీల్‌చౌదరి, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్యే ఎఎస్‌మనోహర్, మాజీప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, సీనియర్ నాయకులు మోహన్‌లు పాల్గొన్నారు.

## కాళభైరేశ్వరునికి ఘనంగా కళ్యాణోత్సవం

తవణంపల్లె, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



మండల కేంద్రం తవణంపల్లెలో ఎత్తైన కొండపై వెలసిన శ్రీకాళభైరేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి వేడుకలలో భాగంగా సోమవారం ఉదయం స్వామి, అమ్మవార్లకు కల్యాణోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి చిగురాకులపల్లెకు చెందిన నందనూరు వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు ఆలయ అర్చకులు శివ పార్వతుల ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేకపూజలతో ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు శాస్త్రోక్తంగా అర్చకులు కల్యాణోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఉభయ దారులు భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ సుబ్రమణ్యం నాయుడు, అర్చకులు,ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

**అశ్వవాహనంపై ఊరేగిన కాళభైరవుడు**

మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారం రాత్రి కాళభైరవుడు అశ్వవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఈనెల 13 నుండి మహాశివరాత్రి ఉత్సవాలు జరుగుతున్న విషయం విధితమే. ఇందులో భాగంగా సోమవారం స్వామివారికి అశ్వవాహనసేవను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈమేరకు స్వామివారికి ఉదయం ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ధూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం రాత్రి అలంకార భూషితులైన స్వామివారిని అశ్వవాహనంపై వుంచి ఊరేగించారు. ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

– ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

– ఘనంగా కబడ్డీ పోటీలు.. బహుమతులు ప్రదానం !!



***కుప్పం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*** క్రీడలతో మానసికోల్లాసం సాధ్యమని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు.మండలంలోని కంగుంది గ్రామంలో మహాశివరా త్రి సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలు సోమవారం ఘనంగా ముగిశాయి. సుమారు 33జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. విజేతలుగా కోలార్‌బాయ్స్‌జట్టు (30వేలు), రెండో బహుమతిగా సెవెన్‌స్టార్ కెఎ (20వేలు), మూడో బహుమతి వాణియంబాడి (15వేలు), నాలుగో బహుమతి మిన్నూరు (10వేలు), ఐదో బహుమతి వేలూరు బాయ్స్ (6వేలు)జట్టు గెలిచాయి. విజేతలకు ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం నగదుబహుమతులు, ట్రోఫీలను అందించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, సర్పంచ్ ధనశేఖర్,సీనియర్ నేత విసి మంజునాథ్, యూనిట్ ఇన్‌చార్జ్ దివాకర్, వైస్ సర్పంచ్ తిరుపతి, పార్టీ అధ్యక్షుడు షరీఫ్, మైనార్టీసెల్ అధ్యక్షుడు మునాఫ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం



శాంతిపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండలంలోని దండికుప్పం గ్రామ సమీపంలోని కొండపై వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామికి సోమవారం కళ్యాణోత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామి,అమ్మవార్లను విశేషంగా అలంకరించి వేదపండితులు మంత్రోచ్ఛారణల మధ్య కళ్యాణోత్సవంను కన్నుల పండువగా జరిపారు. గత వారం రోజులుగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీవారికి మరెక్కడా జరగని విధంగా కళ్యాణోత్సవంను ఈ గ్రామంలో నిర్వహించడం విశేషం. కార్యక్రమాలకు భక్తాదులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## నేడు స్మశాన కొళ్లై పూజలు

కుప్పం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మహాశివరాత్రిని పురస్కరించుకుని కుప్పంలోని నాటారు కులస్తులు మంగళవారం స్మశాన కొళ్లై పూజలను నిర్వహించనున్నారు. శ్రీ అంగాళపరమేశ్వరి అమ్మవారి ఊరేగింపు అనంతరం స్థానిక స్మశాన వాటికలో స్మశాన కొళ్లై పూజలు నిర్వహించనున్నారు.

## వి.కోట పంచాయతీకి 31.21లక్షల ఆదాయం

వి.కోట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



వి.కోట మేజర్ గ్రామ పంచాయతీకి వివిధ గుత్తేల వేలాలతో 31.21లక్షల ఆదాయం లభించినట్లు సర్పంచ్ పిఎన్ లక్ష్మి, ఇఒ నరేష్ తెలిపారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పిఎన్ లక్ష్మి అధ్యక్షతన డిప్యూటీ ఎంపిడిఒ భాస్కర్ నేతృత్వంలో వివిధ గుత్తేలకు సంబంధించి వేలంపాటలు నిర్వహించారు. వారపుకూరగాయల సంత ద్వారా రూ 3.53లక్షలు, దినసరి కూరగాయల సంత 6.63లక్షలు, ప్రైవేట్ బస్టాండ్ రూ 8.40లక్షలు, వారపుపశువుల సంత రూ 4.26లక్షలు, గొర్రెలు, మేకల రుసుం రూ 5.51లక్షలు, కమ్యూనిటీ లెట్రిన్ల ద్వారా 2.25లక్షలు, జంతువధశాల 20వేలు, పాద దినపత్రికలు రూ.1050 వంతున మొత్తం 31.21లక్షల ఆదాయం లభించిందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది సాధిక్ బాషా, జహీర్, పుర ప్రముఖులు, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

## వైభవంగా బృందావన్‌పాఠశాల ఆవిర్భావదినోత్సవం




చిత్తూరురూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

చిత్తూరునగరం, సంతపేటలోగల బృందావన్ పాఠశాల 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమ వారం పాఠశాల ఛైర్మెన్ విజయభాస్కర్, కరస్పాం డెంట్ శైలజకుమారి, డైరెక్టరు ప్రియతేజలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దీపారాధనతో ప్రారంభిం చి పాఠశాల దినదినాభివృద్ధి చెందుతున్న తీరును విద్యాప్రమాణాలను నేటి విద్యార్థులకు అందిస్తున్న విధానాన్ని విద్యార్థుల భవిష్యత్తుకు తీసుకొంటున్న నిర్ణయాలను విద్యార్థులకు శైలజకుమారి, ప్రియతేజలు తెలియజేసారు. అలాగే భారతదేశానికి ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తే దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడగలమని ఛైర్మెన్ పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టగా, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ దేవరాయలు జయంతి

పలమనేరు, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

శ్రీ కృష్ణదేవరాయలు 555వ జయంతిని పలమనేరులో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సమితి (బాస్) ఆధ్వర్యంలో ఎంబిటి రోడ్డులోని శ్రీ కృష్ణదేవరాయలు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళలర్పించారు. అప్పట్లో శ్రీకృష్ణదేవరాయలు మహారాజుగా చక్రవర్తిగా ప్రజా సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారని తెలిపారు. చెరువులు, బావులు, కుంటలు తవ్వించారని సాగునీరు తాగునీటికి లోటు లేకుండా చేశారని, రహదారులకు ఇరువైపులా చెట్లు నాటించారని వివరించారు. ఆప్పటి పాలన స్వర్ణయుగమని పేదలు అనే వారు లేరని రాయలసీమలో రత్నాలు అమ్మకాలు సాగించిన ఘనత శ్రీకృష్ణదేవరాయలదేనన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం అన్నదానం చేశారు. మాజీ డిసిసి అధ్యక్షుడు సుధాకర్, బాస్ అధ్యక్షుడు రూపేష్. సమితి నాయకులు కుమార్, కోటేశ్వర్లు, పిజెసి బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరు డివిజన్

## కమనీయం రమణీయం శ్రీవీరభద్రుని కళ్యాణం

చిట్వేలి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:





స్థానిక మండల పరిధి పాత చిట్వేలి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో స్వామి అమ్మవారి కల్యాణోత్సవం సోమవారం కమనీయం రమణీయంగా జరిగింది. బెంగళూరు వాస్తవ్యులు పద్మరాజు రామచంద్ర రాజు, ధర్మపత్ని పుష్ప కుటుంబ సభ్యుల సహకారంతో మహాశివరాత్రి ఉత్సవాలను రెండు రోజులు పాటు వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకారాలు, విశేష చండీ హోమం చేపట్టారు. ఆలయ అర్చకులు మృత్యుంజయ మరియు వేద పండితులు మంత్రోచ్ఛారణతో ఆలయ ప్రాంగణం ప్రతిధ్వనించింది. కళ్యాణ ఘట్టాన్ని వివరిస్తూ నిర్వహించిన స్వామి అమ్మవారి కళ్యాణం వేడుకలను భక్తులు ఆసక్తిగా తిలకించారు. కళ్యాణానికి గూడూరు వీరాంజనేయ రాజు ద్వారా హైదరాబాద్ కు చెందిన రాయలసీమ క్షత్రియ సేవా సమితి సభ్యులు దాతలుగా వ్యవహరించారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నదానానికి ప్రొద్దుటూరు వాస్తవ్యులు జింకా సంజీవ్ కుమార్ బ్రదర్స్,మీరువా శ్రీనివాస్ అండ్ బ్రదర్స్ మరియు పోలంకి సురేష్ కుటుంబ సభ్యులు సహాయం అందించారు. ఈ వేడుకల్లో కూడా ఛైర్మన్ ముక్కారూపానందరెడ్డి, ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి, ఎమ్మార్వో స్పందన, ఎస్బిఐ మేనేజర్ పుష్పలత, ఎస్సై వినోద్ కుమార్, పలు శాఖల అధికారులు, అనధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,బెంగుళూరు,తెలంగాణ సుదూర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పనివారం తగ్గించాలని వీఆర్వోల నిరసన

చిట్వేలి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త: పని భారం తగ్గించాలని కోరుతూ గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సేవకులు సోమవారం రెవెన్యూ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా వీఆర్ఓ సంఘం అధ్యక్షులు భుజంగేశ్వరరావు మాట్లాడుతూ పని ఒత్తిడి, విభాగాల మధ్య సమన్వయం లోపంతో గ్రామ స్థాయిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వర్క్ టు రూల్స్ అమలు చేస్తున్నప్పటికీ అధికారులు తమకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం, సెలవు రోజుల్లో కూడా విధులు నిర్వర్తించాలని ఒత్తిడి చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ఎం భాస్కర్, ఉదయ్, శ్రీరాములు తదితరులు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఘనంగా విపిఆర్ కండ్రికలో సిద్దులయ్య జాతర

అతిథిగా ముక్కారూపానందరెడ్డి....



రైల్వే కోడూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

రైల్వే కోడూరు మండలంలోని విపిఆర్ కండ్రిక లో సోమవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో సిద్దులయ్య జాతరలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని క్షత్రియులు తనపై చూపిస్తున్న అభిమానం మరువరానిదని గ్రామంలో మొదటిసారిగా సిద్దులయ్య జాతరలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వము చేయని అభివృద్ధిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తున్నదని అందుకే గ్రామస్తులు తన పై అభిమానాన్ని కురిపిస్తూ పూలమాలతో ఊరేగింపు చేయడం గొప్ప విషయం అని అన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో కూటమి నాయకులు ఎక్కడికి వెళ్లినా అభిమానంతో గ్రామస్తులు ఆదరిస్తున్నారని అందుకు నిదర్శనమే ఈ కార్యక్రమంలో తనపైన చూపిస్తున్న అభిమానం అన్నారు. ముఖ్యంగా ఈ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయని, చెప్పిందే చేస్తామని ఒత్తి మాటలు చెప్పే ఆలోచన తనకు లేదని అన్నారు. అనంతరం సిద్దులయ్య స్వామి శివాలయము చుట్టూ ఎద్దుల బండిలో రూపానందరెడ్డిని ఊరేగింపు చేయడం ఎంతో ఉల్లాసాన్ని కలిగించింది. సురపరాజు సుబ్బరాజు, తళ్లం రమణారెడ్డి, జయరామరాజు, మాజీ సర్పంచ్ పుష్పలత, కంచిరాజు రామరాజు, సురేంద్ర రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరభద్ర స్వామి ఆలయం ప్రారంభోత్సవం

పుల్లంపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



మండల పరిధిలోని వత్తలూరు పంచాయతీలోని లేబాకు వారి పల్లి గ్రామంలో సోమవారం శ్రీ వీరభద్ర స్వామి ఆలయ ప్రారంభోత్సవం అత్యంత వైభవంగా కార్య నిర్వాహకులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైల్వే కోడూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కూడా ఛైర్మన్ ముక్కారూపానందరెడ్డి హాజరై శ్రీ వీరభద్ర స్వామి ని దర్శించుకుని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు ముందుగా స్వామివారికి శిఖర, నందీశ్వర ధ్వజ ప్రతిష్ట, శివలింగము మహాగణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్ఠలతో హాజరైన భక్తులకు ఆధ్యాత్మిక శోభతో శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని ఘనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు ఆరే సుధాకర్ నాయుడు నారాయణ నాయుడు మారోతు మల్లికార్జున జీకే సుబ్బారెడ్డి భీమిశెట్టి నారాయణ అనపాల చంద్ర శంకర్ రెడ్డి ఆదినారాయణ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి మణి నాయుడు సన్నపునేని సుధీర్ దేవినేని నారాయణ నాగినేని చంగయ్య చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభచూపిన శ్రీధర్స్ అకాడమీ విద్యార్థులు

తిరుపతి విద్య, ఫిబ్రవరి 16 ప్రభాత వార్త



తిరుపతి ఎ.ఐ.ఆర్. బైపాస్ రోడ్ లోని శ్రీధర్స్ అకాడమీ విద్యార్థులు సోమవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ పేస్ వన్ 2026 ఫలితాలలో జాతీయ స్థాయిలో అత్యుత్తమ పెర్సెన్టైల్ సాధించినట్లు చైర్మన్ మద్దినేని శ్రీధర్ తెలియచేశారు. బి. జస్వంత్ తేజ రెడ్డి 99.07, జె. చరిత్ 98.86, వి. శ్రీకర్ రెడ్డి 98.56, ఎ. హరజిత్ 97.52, కె. ధనుష్ 96.96, కె. నిత్యా శ్రీ కళ్యాణి 96.55, ఇ. మంజుశ్రీ 94.62, యస్. మహ్మద్ ఇమ్రాన్ 94.39, ఎ. వి. ధరణీష్ 94.12, ఆర్. లక్ష్మి శ్రీనివాస్, 93.43 పెర్సెన్టైల్ ను , 52 విద్యార్థిని, విద్యార్థులు 85 పెర్సెన్టైల్ పైబడిన సాధించారని ఈ ప్రతిభ చూపిన విద్యార్థినీ, విద్యార్థులను చైర్మన్ మద్దినేని శ్రీధర్ అధ్యాపక బృందము అభినందించారు. తమ సంస్థ పాటిస్తున్న అత్యుత్తమ విద్యాప్రమణాలతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన తెలిపారు.

## బాల్ బ్యాడ్మింటన్ అభివృద్ధికి సహాకరించండి

తొట్టంబేడు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



తిరుపతిజిల్లాలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు కొదవ లేదు కానీ వారికి తగిన ప్రోత్సాహం లేదని రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.బాలాజి సారథ్యంలో అసోసియేషన్ సభ్యులు శాప్ చైర్మెన్ రవినాయుడును అభ్యర్థించారు. సోమవారం చైర్మెన్‌ను మర్యాద పూర్వకంగా కలసి అభినందించారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడా అభివృద్ధికి సహాకరించాలని కోరారు. స్పందించిన చైర్మెన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు తగిన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. బాలాజితో పాటు అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటస్వామి, క్రాంతికుమార్‌లున్నారు.

## రెడ్డిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అన్నదానం

తొట్టంబేడు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త




శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి రెడ్డిస్ అసోసియేసన్ సారథ్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసారు. వేలాది మంది భక్తులకు అన్నదనం జరిపారు. ఈ కార్యక్రమాల్లో అధ్యక్షులు చెంచురెడ్డి, ప్రముఖులు ఎం.రఘు రామిరెడ్డి కందాటి ఈశ్వర్‌రెడ్డి, ఎం. ఎంఎస్‌రెడ్డి, కడపరాజారెడ్డి, వయ్యాల సుందరరామిరెడ్డి, ఎండి బత్తిరెడ్డి, బియ్యపు గోవిందరెడ్డి, వయ్యాల చంద్రశేఖర్‌రెడ్డి, బర్రి అమత్‌నాథ్‌రెడ్డి, పుల్లురు గురునాధం రెడ్డి, జింగిలపాళెం భాస్కర్‌రెడ్డి, నాగోలు కిరణ్‌రెడ్డి నిడిగింటి కృష్ణగిరిరెడ్డి, నెల్లూరు పెద్దారెడ్డి, దూడల సుబ్బరామిరెడ్డి, పాగాలి దశరదరామిరెడ్డి వేనాటి సుధాకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, మునిరెడ్డి, మహేందర్‌రెడ్డి, రఘునాధరెడ్డి, రాజారెడ్డి, చంద్రారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరశురామేశ్వరుని సేవలో మాజీ ఎంఎల్‌ఏ

ఏర్పేడు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



గుడిమల్లంలో వెలసిన ఆనందవల్లి సమేత పరశురామేశ్వరుని సేవలో సోమవారం మాజీ శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి వైకాపా ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలతో కలసి పాల్గొన్నారు. సోమవారం వారు ఆలయానికి వెళ్ళగా మాజీ ఆలయ చైర్మెన్ నరసింహాయాదవ్ ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. ఆయనతో పాటు మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఏర్పేడు మండల పార్టీ అధ్యక్షుడు రమణయ్య యాదవ్, కిషోర్‌రెడ్డి, చంద్ర, రాజశేఖర్, సురేష్, శరవణ కుమార్ మున్నారాయల్, బుల్లెట్ జయశ్యాం తదితరులుపాల్గొన్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్లను దర్శించుకోగా వారికి వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలను అందించారు.

## శేషవాహనంపై ప్రసన్న వెంకటేశ్వరస్వామి

శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిమండలం తొండమాన్‌పురంలో టిటిడి అనుబంధ ఆలయం అయిన శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఉదయం ధ్వజారోహణంతో ప్రారంభమైన ఉత్సవాల్లో రాత్రి స్వామి అమ్మవార్లను శేషవాహనంపై ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ ఇన్సె పెక్టర్ సుధీర్ సారధ్యంలో ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. శేషవవాహనంపై స్వామి అమ్మవార్ల ను గ్రామస్తులు దర్శించుకున్నారు.

## పానగల్ పూర్వ విద్యార్థులచే అన్నదానం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలోని పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు సోమవారం మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అన్నదానం జరిపారు. సూపర్ స్నేహితుల మిత్ర బృందం సార్థ్యంలో రథోత్సవం సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం ఆకలి తీర్చుటకు అన్నదానం జరిపారు. 1982-83 బ్యాచ్ విద్యార్థులు 16 సంవత్సరాలుగా క్రమం తప్పక అన్నదానం జరుపుతూ భక్తులకుసన్నిహితులౌతున్నారు. ఈ కార్యక్రమాలోన్ల మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పోట్లూలూరు రవిచంద్ర, మమత, ఎన్ఎస్ రాఘవన్, అరుణ, ఎస్ మ ణి, పముజల అమృతమ్మ, డి.అరవిందమ్మ, షేక్ అబ్దుల్‌జబ్బార్, షేక్ జీలాని రెడ్డిపల్లి ప్రసాద్, చిర్రి గోపాల్, పటెట్టం సురేష్, ఉచ్చురుహిందూ, దామల చెరువు గిరిజేశ్వరి, షేక్ అక్బర్‌బాషా, ఎస్‌రమణ, దాసుగారి పార్వతి, ఎస్‌వెంకటేశన్, అత్తిరాలభాస్కర్, ఈశ్వరమ్మ, మోటుపాళెంశేఖర్, రాజేంద్ర, ఎ.రవి, నీలవర్ణయ్య పాల్గొన్నారు.

## పరిశుభ్రతతో జబ్బులు దూరం

బుచ్చినాయుడు కండ్రిగ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



బుచ్చినాయుడు కండ్రిగ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సహజ ఇంగ్లీష్ మీడియం ప్రైవేటు పాఠశాలలో వైద్యాధికారి మురళీధరరెడ్డి, డా. ఉదయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఆరోగ్య అధికారి డీఎన్ వెంకటేశులు నులి పురుగులు నివారణ కార్యక్రమంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ కలుషిత ఆహారం ద్వారా నీటి ద్వారా, అపరిశుభ్ర చేతుల ద్వారా నులి పురుగులు, కుంకీ పురుగులు ఏలిక పాములు, బద్ద పురుగులు గుడ్లు మన ఉదరములోకినిక చేరుతాయన్నారు. మనం తీసుకునేటువంటి ఆహారంలోని శక్తినంతటిని అవి భుజించి మనకు రక్తహీనతను కలుగచేస్తుంది. ఈ రక్తహీనత మన పెరుగుదలకు, చురుకు దనానికి, చదువులకు ఆటంకం కలిగిస్తుంది. తరచూ కడుపు నొప్పి రావడం, వీరేచనాలు కావడం, కళ్ల తిరగడం, వాంతులు కావడం మొదలగు లక్షణాలతో పిల్లల ఎదుగుదల ఆరోగ్యం, చదువు నాశనం అవుతుందన్నారు. కాబట్టి ప్రభుత్వం వారు ప్రతి ఆరు నెలలకు ఒక సారి ఈ నులి పురుగుల నివారణ దినోత్సవం అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికి అంగన్‌వాడీలోను, పాఠశాలలోను, ప్రైవేటు పాఠశాలల్లోను, ఇళ్ళ వద్ద ఈ ఆల్బండా జోలు టాబ్లెట్స్ నమిలి మింగించడం ద్వారా ఈ పురుగులను నాశనం చేయవచ్చున్నారు. జాగ్రత్తలు పాటించడం ద్వారా ఆరు నెలలకు ఒక సారి ఆల్బెండి జోలు టాబ్లెట్స్ మింగడం ద్వారా రక్తహీనతను జయించవచ్చున్నారు. కాబట్టి 17వ తేదీ జరిగేటువంటి ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ఈ టాబ్లెట్లు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సహజ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో నారాయణ ప్రభంజనం.

జాతీయ స్థాయిలో టాపర్‌గా నారాయణ విద్యార్థి.

**తిరుపతి విద్య, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**



ఎస్టీఏ ఆధ్వర్యంలో గత నెల 21 నుంచి 29వ తేదీ వరకు జరిగిన జేఈఈ మెయిన్స్ సెషన్1 ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. ఇందులో నారాయణ విద్యాసంస్థలు మరో మారు ప్రభంజనాన్ని సృష్టించాయి. ఫలితాలలో తిరుపతి ఎమ్మార్ పల్లిలోని నారాయణ ఐఐటీ అకాడమికీ చెందన విద్యార్థి ఎన్ మహిత్ జాతీయ స్థాయిలో ప్రతిభ చూపి 100 పర్సెంటైల్ మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా నారాయణ కళాశాలల డీజీఎం కొండల రావు మాట్లాడుతూ పరీక్ష ఏదైనా విజయం నారాయణాదేనని మరో మారు నిరూపితమైందన్నారు. తమ విద్యార్థి జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం కళాశాలకు గర్వకారణమని కొనియాడారు. వీరితో పాటు పదుల సంఖ్యలో విద్యార్థులు 98 పర్సెంటైల్ కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థిని ని ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ నారాయణ ఐఐటీ అకాడమీలో నాణ్యమైన విద్యను అందించడంతోనే మా అబ్బాయి జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం పొందారని తెలిపారు.

## భక్తులకు అన్నదానం



తిరుచానూరు ,పిబ్రవరి 16ప్రభాతవార్త: తిరుచానూరు సమీపంలోని ముండ్లపూడిలో మహాశివరాత్రి కార్యక్రమాలు రెండు రోజులపాటు ఆలయ చైర్మన్ దొడ్డారెడ్డి మనోహర్‌రెడ్డిఆధ్వర్యంలోజరి గాయి. రామలింగేశ్వర స్వామి ఆలయంలో జానపద కళ కోలాటాలు పలువురిని ఆకర్షించింది. రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, గ్రామ పెద్దలు హేమాద్రి రెడ్డి, కె ఎన్ రాజా ,తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి ,రెడ్డప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## వినీల కి డాక్టరేట్

యూనివర్సిటీ(తిరుపతి), పిబ్రవరి 16ప్రభాతవార్త:



పద్మావతి మహిళా విశ్వవిద్యా లయం పరిశోధన విద్యార్థిని ఎస్ .వినీల కి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య అనురాధ తెలిపారు. ఈమె ప్రొఫెసర్ సంత్ రాణి , ప్రొఫెసర్ కె .స్వాతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ మార్గదర్శకత్వంతో ఫార్మకోలాజికల్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ సెలెక్టెడ్ ఫైటో కెమికల్స్ ఆన్ న్యూరోపతి ఇన్డ్యూస్డ్ బై వేరియస్ అనిమల్ మోడల్స్ అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు.

## ఎస్‌పిఎంవివిలో శిక్షణ

యూనివర్సిటీ(తిరుపతి), పిబ్రవరి 16ప్రభాతవార్త:



పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలోని ఉమెన్ బయోటెక్ ఇన్క్యుబేషన్ ఫెసిలిటీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి ఉన్నత శిక్షా అభియాన్ కార్యక్రమంలో శిక్షణ జరిగింది. పద్మావతి బాలికల హైస్కూల్ విద్యార్థులకు విజ్ఞానశాస్త్రం, సాంకేతికత, ఇంజనీరింగ్ మరియు గణితశాస్త్రం శిక్షణ ప్రాయోగిక ప్రదర్శన కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆచార్య సి. వాణి ,,ఆచార్య ఎం. విద్యావతి ,డాక్టర్ శోభారాణి తుంగా పాల్గొన్నారు.

## కళ్యాణ వెంకన్న చక్రస్నానంలో "పులివర్తి దంపతులు"

చంద్రగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



శ్రీనివాస మంగాపురంలో వెసియున్న శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో సోమవారం జరిగిన చక్రస్నానం కార్యక్రమంలో ఎంఎల్ఏ పులివర్తి నాని, పులివర్తి సుధారెడ్డి దంప తులు పాల్గొని పుష్కరిణీ స్నానమాచరించారు. ఈ సందర్భంగా ఆలయ పుష్కరిణీ వద్ద నిర్వహించిన స్నపన తిరుమంజనం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అధికారులు వారికి స్వామి వారి దర్శన ఏర్పాట్లు గావించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## 19 ఏళ్ళ లోపు వారికి నులిపురుగుల మాత్రలు

వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్న



**చంద్రగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** 19 ఏళ్ళ వయస్సులోపు వున్న ప్రతి ఒక్కరికీ నులిపురుగుల నిర్మూలనకు మాత్రలు పంపిణీ చేయాలని వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్, జిల్లా పరిశీలకులు డాక్టర్ ప్రసన్న అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం చంద్రగిరిలోని క్షేత్ర స్థాయిలోని జెఎన్ఎస్ ముస్లిం (హీరా ఉర్దూ పాఠశాల) స్కూల్, చైతన్య స్కూల్, చంద్రగిరి కోట, తొండవాడ గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులిపురుగుల కారణంగా రక్తహీనతకు గురయ్యే అవకాశం వుందన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిడి సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రెడ్డి ప్రసాద్, చంద్రగిరి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ, ఎంపిహెచ్ఎ గౌడ, ఎంపిహెచ్ఈఓ సి.శివరాజు, సూపర్‌వైజర్ వాసుదేవరెడ్డి, ఏఎన్ఎంలు గుర్రమ్మ, మోహన, లక్ష్మీదేవి, రాధమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరావతి జెఏసి పిలుపు విజయవంతానికి సిద్దం.!

అమరావతి రెవెన్యూ ఎంపాయిస్ చంద్రగిరి మండల జెఏసి

చంద్రగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అమరావతి రెవెన్యూ యంప్లాయ్స్ జెఏసి ఇచ్చే పిలుపును విజయవంతం చేయడానికి తాము సిద్దంగా వున్నట్లు అమరావతి రెవెన్యూ యంప్లాయ్స్ చంద్రగిరి మండల జెఏసి ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు జెఏసి మండల అధ్యక్షుడు రెడ్డి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అమరావతి రెవెన్యూ యంప్లాయ్స్ జెఏసిఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ఏడాది డిశంబర్ 19న రెవెన్యూ మంత్రికి రెవెన్యూ సమస్యలపై వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అదే నెల 24న రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ నేపధ్యంలో తదుపరి చర్యల నిమిత్తం జెఏసి ఎటువంటి పిలుపును ఇచ్చినప్పటికీ అమలు చేయడానికి సిద్దంగా వున్నట్లు ప్రకటించారు. జెఏసి మండల కార్యదర్శి డి.రుకేశ్వర్, వీఆర్ఓలు అశోక్, విజయ్, విష్ణువర్ధన్, బాలకృష్ణ, ధనుంజయవర్మ, భాస్కర్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన చైర్మన్

రేణిగుంట ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



రేణిగుంట గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పుస్తకాలను, గ్రంథాలను, రచనలు, నిఘంటువులను పరిశీలించి పుస్తక నిర్వహణను మెచ్చుకున్నారు. దినపత్రికలను ప్రతిరోజు ఎంత మంది పాఠకులు చదువుతున్నారని ఆరా తీశారు. గ్రంథాలయాలకు వచ్చే పాఠకులకు సౌకర్యాలు సరిగా ఉన్నాయో లేదో పరిశీలించారు. గ్రంథాలయ అధికారి నాగరాణి గ్రంథాల యాన్ని నిర్వహిస్తున్న విధానాన్ని ప్రశంసించారు.

## శాప్ చైర్మన్‌ను కలిసిన బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు

తిరుపతి క్రీడ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ రవినాయుడు ని ఆంధ్రప్రదేశ్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పి. బాలాజీ, చిత్తూరు జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటస్వామి, మరియు క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

చంద్రగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం (30-40 మధ్యన వయస్సు గల) చంద్రగిరి నూకలగుంట సచివాలయానికి సమీపంలో లభ్యమైనట్లు ఎస్ఐ రవిప్రకాష్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానికుల నుండి లభించిన సమాచారంతో సంఘటనా స్థలికి చేరుకున్న ఆయన మృతదేహాన్ని పరిశీలించారు. గుర్తుపట్టలేని స్థితిలో వున్న మృతుడి చేతికి స్టీల్ కడియం వున్నట్లు తెలిపారు. మృతుడు షర్టు లేకుండా ప్యాంట్ ధరించివున్నాడు. మృతదేహం వద్ద త్రాగిన మద్యం బాటిళ్ళు లభ్యం కావడంతో హత్యా, లేదా మద్యం మత్తులో మరణించాడా అనే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టు నివేదిక అందితే మరింత సమాచారం లభించగలదని అన్నారు. ఎవరైనా మీ కుటుంబ సభ్యుడు కనిపించకుండా పోయినట్లయితే తమను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

## ఊరూ వాడ అన్నదానాల సందడి

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏటా నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శివరాత్రి పర్వదినం, రథోత్సవం, కళ్యాణోత్సవం సందర్భంగా ఏ వీధిలో చూసినా అన్నదానాల సందడి నెలకొంది. ఈనేపధ్యంలో సోమవారం రథోత్సవం సందర్భంగా తేరివీధిలోని జ్యోతి మెటల్స్ నిర్వాహకులు నందకుమార్ వేలాది మందికి అన్నదానం ఏర్పాటు చేసారు. కాగా పుష్పగిరి మఠం వద్ద రెండు రోజుల నుంచి వేలాది మందికి భోజన వసతి కల్పించారు. ఇక అల్లమ ప్రభుదేవ సత్రం లీజు దారులు మూడు రోజుల పాటు అన్నదానం ఏర్పాటు చేసారు. రాంబాబు నాయుడు, జయనాయుడు, చిట్టి, రామకృష్ణమనాయుడు, అనంద్‌వారిసహచరులుభక్తులసేవలో తరిస్తున్నారు.

## అన్నదానం జరిపిన హైదరాబాద్ డెప్యూటి కలెక్టర్



***శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త*** శ్రీకాళహస్తి లోని పానగల్‌లో సోమవారం శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సుజుకి షోరూం నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హైదరాబాదు డెప్యూటి కలెక్టర్ నారాయణరావు హాజరై భక్తులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో సుజుకి నిర్వాహకులురవి, జనమాల గురవయ్య,, పానగల్ మురళి, గుండాల బాబు, ధనంజయులు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## పిజిఆర్ఎస్‌కు సమస్యల వెల్లువ

తిరుపతి, పిబ్రవరి 16ప్రభాతవార్త:



నగరంలోని ఆయా డివిజన్లలో సమస్యలపై ప్రజలు నగరపాలకసంస్థ కమిషనర్ ఎన్.మౌర్య కు విన్నవించారు. కొరమేను గుంటలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయాలని, రైల్వే కాలనీ లో గాంధీ, భగత్ సింగ్ విగ్రహాలను నిచ్చెన ఏర్పాటు చేయాలని, ఫ్లెక్సీలు ఎక్కువగా కడుతున్నారు చర్యలు తీసుకోవాలని, ఎస్వీయు ఫ్లైఓవర్ దిగిన తరువాత ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయాలని, దండి మార్చ్ వంటిది ఏర్పాటు చేయాలని, శివజ్యోతినగర్ లో అనధికారిక నిర్మానాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 25 వినతులు వచ్చినట్లు కమిషనర్ మౌర్య తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## రోగ నివారణకు దిక్సూచి యోగ పీఠాధీశులు స్వామి

తిరుపతి విద్య, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త




ఆధునిక కాలంలో మానవుని సర్వరోగ నివారణకు దిక్సూచి యోగాసనాలని అని శ్రీకృష్ణాశ్రమ దక్షణా మూర్తి పీఠం పీఠాధీశులు స్వామి సదానంద మహా రాజ్ పేర్కొన్నారు. సోమవారం జాతీయ సంస్కృత వర్సిటీలో జరిగిన అఖిల భారత సంస్కృత వర్సిటీల ప్రాయోగిక యోగా పోటీల సంగమం2026 ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో జాతీయ స్థాయిలో యోగాసన పోటీలు నిర్వహించటం యోగశాస్త్ర జ్ఞాన భోదనకు చక్కటి ప్రచార వేదిక అన్నారు. యోగ శాస్త్రం ద్వారా మానవుడు ఇంద్రియ నిగ్రహాన్ని పొంది స్వస్థమైన శరీరాన్ని పొందుతారన్నారు. అనంతరం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులలో యోగాశాస్త్ర పరిజ్ఞానాన్ని పెంచి ప్రతిభను వెలికితీసేందుకు జాతీయ స్థాయి యోగా పోటీలు నిర్వహించడం జరిందన్నారు. పోటీలలో 14 సంస్కృత వర్సిటీల నుంచి విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వీసీ ప్రొఫెసర్ హరేకృష్ణ శథపది, రిజిస్ట్రార్ వెంకటనారాయణరావు, డీన్ రజనీకాంత్ శుక్లా, ప్రొఫెసర్ విష్ణుభట్టాచార్యులు, ప్రొఫెసర్ దక్షి ణమూర్తి శర్మ, రంగనాథన్, అధ్యాపకులు డాక్టర్ జ్యోతి, డాక్టర్ తపన్ కుమార్ గడై, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సీబీఎస్ఈ ప్లస్2 పరీక్షలు ప్రారంభం.

తిరుపతి విద్య, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

జిల్లాలో సెంట్రల్ సిలబస్ సీబీఎస్ఈ 12వ తరగతి (ప్లస్2) చదువుతున్న విద్యార్థులకు మంగళవారం నుంచి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. తిరుపతి కేంద్రంగా మూడు పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఏప్రిల్ 10వరకు జరగనున్న పరీక్షలకు జిల్లాలో సుమారు 3,655 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు సమాచారం.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుడిగాలి పర్యటన

తిరుపతి విద్య, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



జిల్లాలోని గ్రంథాలయాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించారు. పర్యటన లో భాగంగా అన్నమయ్య సర్కిల్ లోని శాఖా గ్రంథాలయం తిరుపతి నీ తనఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠకులు తో పరిచయ వేదిక ను నిర్వహించి పాఠకులు కోరినటువంటి ఫ్రీ వైఫై ఇవ్వడంలోని సాదాసాద్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకుం టానని, పోటీ పరీక్షలకు అవసరమగు కంపిటేటివ్ పుస్తకాలను కొనటానికి , ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, విద్యాశాఖా మాత్యులు నారా లోకేష్ ని సంప్రదించి గ్రంథాలయాల అభివృధికి. సెస్ వసూలుకు . బడ్జెట్ కేటాయింపు నకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్1 గ్రంథాలయాధికారి జె శివప్రసాద్, రికార్డు అసిస్టెంట్ పి.గోవింద్ ,పాఠకులు పాల్గొన్నారు.

## గుంతలతో అధ్వానంగా మారిన కోటమంగాపురం రోడ్డు



**కేవీబీ పురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:** మండలంలోని మిద్దికండ్రిగ నుంచి కోటమంగాపురం రోడ్డు మార్గం పూర్తిగా అధ్వానంగా మారి గుంతలమయంగా దర్శనమిస్తోంది. ఈ రోడ్డు మార్గం రెండు దశాబ్దాల క్రితం నిర్మించారని, అయితే కాలక్రమేనా రోడ్డు మార్గం గుంతలమయంతో అధ్వానంగా మారి రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా మారిందని కోట మంగాపురం గ్రామ ప్రజలు వాపోతున్నారు. అయితే పలుమార్లు రోడ్డు మార్గం గురించి గ్రామానికి వచ్చినటువంటి అధికారులకు విన్నవించుకున్నా కూడా రోడ్డు మరమ్మతులు చేపట్టలేదని, ఇపుడు కోటమంగాపురం రోడ్డు పూర్తిగా గుంతలమయంతో ఏర్పడి తారు రోడ్డు లేని మట్టి రోడ్డుగా తయారైందని వాపోయారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామాల్లో రోడ్డులను మరమ్మతులు చేపట్టి, అలాగే పూర్తిగా దెబ్బతిన్న రోడ్డును కొత్తగా నిర్మించే విధంగా చర్యలు చేపట్టినప్పటికీ ఈ కోటమంగాపురం రోడ్డు మార్గం ఇలా గుంతలతో దర్శనమిస్తోందన్నారు. ఇంత అధ్వానంగా గుంతలతో రోడ్డు దర్శనమిస్తున్నా తిరుపతి జిల్లా ఆర్అండ్‌బీ వారు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్య ధోరణలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఈ రోడ్డు మరమ్మతులు చేపట్టి పూర్తి వినియోగానికి తీసుకురావలసిందిగా కోటమంగాపురం గ్రామ వాసులు తెలిపారు.

## శివాలయంలో వెయ్యి మందికి అన్నదానం

కేవీబీ పురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:



మండలంలోని కాట్రపల్లి గ్రామంలో వెలసిన శివయ్య ఆలయ సన్నిధిలో దాత శంఖం బాలయ్య, శంఖం మునీంద్ర ఆధ్వర్యంలో సోమవారం స్వామివారికి విశేష పూజలుచేసి పురోహితులచే నైవేద్యాలను అందించారు. అనంతరం 12 గంటల నుంచి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని శంఖం మునీంద్ర, బాలయ్య తదితరులు ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం ఆధునిక పద్ధతులతో ఆలయ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు, అందరూ కూడా ఆలయానికి సహకరించాల్సిన బాధ్యత భక్తాగ్రేసులపై ఉందని శంఖం మునీంద్ర, బాలయ్యలు తెలిపారు.

## కృష్ణదేవరాయల జయంతిని

తిరుపతి, పిబ్రవరి 16ప్రభాతవార్త:



సనాతన ధర్మ పరిరక్షకుడు, విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణదేవ రాయల జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కాపు నాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కరుణానిధి విజ్ఞప్తి చేశారు. శ్రీకృష్ణ దేవరాయల 555వ జయంతి సందర్భంగా తిరుపతిలో సోమవారం దేవరాయల విగ్రహానికి పుష్పమాలాంకృతులను చేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ డాక్టర్ కరుణానిధి ,జి యస్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.యస్.ప్రసాద్ , సురేష్, మూవీ డైరెక్టర్ వాసుదేవ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషకు వన్నెతెచ్చిన కవి

తిరుపతి, పిబ్రవరి 16ప్రభాతవార్త:



విజయనగర సామ్రాజ్య అధినేత, తెలుగు భాషకు వన్నెతెచ్చిన కవి సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయలు అని రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి కొనియాడారు. కృష్ణదేవరాయల 555వ జయంతి సందర్భంగా సోమవారం గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయుల విగ్రహానికి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో కే ఎన్ రాజా, పురోహితుడు సురేష్ స్వామి ,తొండమనాటి సుబ్రహ్మణ్యరెడ్డి పాల్గోనగా ,కళాకారులు డాక్టర్ విద్వాన్ కస్పా పద్మనాభం, మిమిక్రి ఆర్టిస్ట్ శాంబోల హరినాథ్ కు శ్రీకృష్ణదేవరాయలు పురస్కారాలు అందజేశారు .

## రాష్ట్ర స్థాయిలో అబాకస్ పోటీలో 3వ స్థానంలో స్థానం సాధించిన శేషసాయి విద్యార్థులు

పుత్తూరు రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

రాష్ట్ర స్థాయిలో విజయవాడలో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్, వేదిక్ మ్యాథ్స్ పోటీల్లో పుత్తూరు పట్టణంలోని శేషసాయి హైస్కూలు విద్యార్థులు విశిష్ట ప్రతిభను కనబరచారు. రాష్ట్ర స్థాయిలో వివిధ జిల్లాల నుంచి అనేక మంది విద్యార్థులు పాల్గొనగా 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆర్.హరిప్రసాద్ వేదిక్ మ్యాథ్స్‌లో ఉత్తీర్ణత సాధించి 3వ బహుమతిని అందుకున్నారు. అబాకస్‌లో 1వ తరగతికి చెందిన ఎం.శ్రీకాంత్ 3వ బహుమతిని అందుకున్నారు. పాఠశాల ఇన్‌చార్జి, కరస్పాండెంట్ ఎం.ఎస్.ఇంద్రజిత్తు, డైరెక్టర్లు కె.రమేష్, డి.జయప్రకాష్, ఎస్.వి.సుబ్బయ్య, కె.మనోజ్, శారద, నరసింహన్, ప్రభాకర్, బాబు, భానుమూర్తి పాఠశాల సిబ్బందిని, ఉపాధ్యాయుల కృషిని విద్యార్థులను అభినందించారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## బడ్జెట్లో మున్సిపల్ కార్మికులకు తీరని అన్యాయం




వెంకటగిరి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో వెంకటగిరి మున్సిపల్ కార్యాలయం వద్ద రాష్ట్ర బడ్జెట్లో మున్సిపల్ కార్మికులకు జరిగిన అన్యాయాన్ని ఖండిస్తూ నిరసిస్తూ ధర్నా చేపట్టడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డీపల్లి చెంగయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను రాష్ట్ర బడ్జెట్ నిరాశపరిచిందని అన్నారు. ఈరోజు మనం తీవ్ర ఆవేదనతో, పోరాట సంకల్పంతో ఇక్కడ చేరుకున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2026-27 సంవత్సరానికి గాను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అంకెల పరంగా గొప్పగా కనిపిస్తుందని అన్నారు. మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల ఆశలను పూర్తిగా నీరుగార్చిందని అన్నారు. అదే సమయంలో ప్రైవేటీకరణ, అవుట్సోర్సింగ్ విధానాలను వేగవంతం చేసే సంకేతాలు ఇవ్వడం మున్సిపల్ కార్మికుల భవిష్యత్తుకు ముప్పు కలిగిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు నాయకులు సుబ్బయ్య, ప్రసాద్, పెంచలయ్య, పోలయ్య, రమణయ్య, శుభ రత్నమ్మ ఇందరమ్మ మాధురి తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట విద్యుత్ వెలుగులకు 70 ఏళ్లు




సూళ్లూరుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి తొమ్మిదేళ్లయినప్పటికీ చిన్న గ్రామమైన సూళ్లూరుపేటకు విద్యుత్ సౌకర్యం లేకుండా ఉండేది. ఈ నేపథ్యంలో అప్పటి గ్రామ సర్పంచ్ కాళంగి రాజగోపాల్‌శెట్టి ప్రత్యేక చొరవ తీసుకుని ఆయనకు ఉన్న రాజకీయ పరిచయాలతో సూళ్లూరుపేట ప్రాంతానికి విద్యుత్ సౌకర్యాన్ని ప్రప్రథమంగా తీసుకురావడంలో సఫలీకృతులయ్యారు. ఫిబ్రవరి 17, 1956వ సంవత్సరంలో అప్పటి డిప్యూటీ సీఎం నీలం సంజీవరెడ్డి, రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షుడు ఎసి సుబ్బారెడ్డి తదితరుల సమక్షంలో సూళ్లూరుపేటకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించారు. అప్పట్లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యాన్ని అందజేసిన ప్రముఖులు నీలం సంజీవరెడ్డి, ఎసి సుబ్బారెడ్డిలకు పౌరసన్మానాన్ని నిర్వహించారు. గతంలో 2006వ సంవత్సరంలో ఇదే విధంగా విద్యుత్ సౌకర్యం ఏర్పడి 50 సంవత్సరాలైన సందర్భంగా విద్యుత్‌శాఖ వారి ఆధ్వర్యంలో భారీగా సభ నిర్వహించి అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఇదే పంథాలో 17వ తేదీ మంగళవారం అప్పటి సర్పంచ్ కాళంగి రాజగోపాల్‌శెట్టి విగ్రహానికి నివాళి అర్పించడంతో పాటు అప్పటి శిలాఫలకానికి పూలమాలలు వేసి వేడుకలు నిర్వహించనున్నారు.

## రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే బడ్జెట్ : ఎమ్మెల్యే



నాయుడుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం నెరవేరేలా 2026-27 సంవత్సర బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలియజేశారు. సోమవారం నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఉమ్మడి కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ డబుల్ ఇంజన్ సర్కార్‌ల ప్రగతి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో 2019 నుండి 2024 వరకు 2.79 లక్షల కోట్లు మాత్రమే బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా 3.32 లక్షల కోట్లు రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి పిల్లలకు యూనిఫామ్, బుక్స్, బ్యాగులు, ఒక క్లాస్ ఒక టీచర్ అని అప్ గ్రేడ్ చేస్తూ, 3,4,5 తరగతులకు ఒకే టీచర్ ఉన్న పాఠశాలలను ఒక తరగతికి ఒకే టీచర్ అంటూ విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలు తెచ్చి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి అశోక్ కుమార్‌రెడ్డి, కురుగొండ్ల పిఎసిఎస్ ఛైర్పర్సన్ డాక్టర్ దారా అంకయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి, పసల గంగా ప్రసాద్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం




సూళ్లూరుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సూళ్లూరుపేటలోని నాగేశ్వరస్వామి దేవస్థానంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తులసీ ఆయుర్వేద ఆసుపత్రి వారి సహకారంతో సోమవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ శివప్రసాద్ రోగులను పరిశీలించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ తాటిపర్తి ఆదినారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇతర శాఖల్లో పనులు కేటాయించరాదు



వాకాడు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: మండల కేంద్రమైన చిట్టమూరు తహసిల్దార్ కార్యాలయం రెవెన్యూ సంబంధించినటివి మాత్రమే పనులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇతర శాఖలు సంబంధించి పనులు కేటాయించి రాదని విఆర్‌ఓలు నల్ల బ్యాడ్జీలతో నిరసనలు చేపట్టారు. సోమవారం చిట్టమూరు మండల తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో విఆర్‌ఓ లు సంఘం అధిష్ఠానం మేరకు చిట్టమూరు మండలం వీఆర్వోలు నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విఆర్వోలు కలిసి మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారులకు ఇతర శాఖల వర్క్‌లు నుండి మినహాయింపు కేటాయించాలన్నారు. విఆర్‌ఓలకు ప్రమోషన్ లు వెంటనే ఇవ్వాలని వీఆర్వోలు తెలిపారు. తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన వీఆర్వోలు తహసిల్దార్ రామయ్య విఆర్వోల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం విఆర్‌ఓలను గుర్తించాలి



నాయుడుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా సంగం పిలుపు మేరకు వీఆర్వోల పని ఒత్తిడితో మా వీఆర్వోలు యాక్సిడెంట్లు పాలవడం, మరి కొంతమంది ఆత్మహత్యల పాలవడం అధికారుల వైఖరిపై రాష్ట్ర సంఘంలో తీసుకున్న నిర్ణయం మేరకు సోమవారం రాష్ట్రంలోని అన్ని తహసిల్దార్ కార్యాలయాల వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే చనిపోయిన వీఆర్వోలకు సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబాలకు సంఘీభావంగా ఉంటామని తెలియజేస్తూ రాష్ట్రంలో పనిచేస్తున్న విఆర్వోలు ఎవరు కూడా ఆందోళన చెందవద్దు అని ఎవరు ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం మీకు అండగా ఉంటుందని తెలియజేయడానికి ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. అలాగే రాష్ట్ర, జిల్లా స్థాయిలో రెవిన్యూ జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారులలో సమన్వయం లేకపోవడం వల్ల గ్రౌండ్ లెవెల్లో పనిచేస్తున్న మా గ్రామ రెవెన్యూ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ సమస్యలపై ఇప్పటికీ మా రాష్ట్ర ఉన్నత అధికారుల దృష్టికి మా గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలు పరిష్కరించాలని తెలియజేసిన ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. గ్రౌండ్ లెవెల్‌లో ఉన్న వాస్తవ పరిస్థితులను తీసుకొని రీ సర్వే జరిగిన గ్రామాలలో పాస్ పుస్తకాలు కరెక్ట్‌గా రైతులకు అందజేయాలంటే వీఆర్వోలకు, సర్వేర్‌లకు కావలసిన సమయం ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే మా సమస్యలపై కూడా వెంటనే మాతో చర్చించి మా సమస్యలు పరిష్కారానికి కూడా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు.

## ఎస్ఐను సన్మానించిన టిడిపి నేత



నాయుడుపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: ఓజిలి మండల సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) శ్రీకాంత్‌ని సోమవారం ఓజిలి మండల టిడిపి నూతన అధ్యక్షులు పాడి వెంకట సుబ్బయ్య యాదవ్ లతో మండల తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయనను కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నూతన అధ్యక్షులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, మాజీ మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాదర్తి ప్రకాష్ నాయుడు, ప్రభాకర్ నాయుడు, సురేష్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కాటూరు కోటేశ్వరరావు, జయ చంద్ర రెడ్డి, కార్తీక్ రాజుతో, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నెమళ్ళపూడి తేదేపా యువ నాయకులు రాజా, బట్ల కనుపూరు తెలుగుదేశం యువ నాయకులు నాగయ్య,పాటు మరికొందరు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలి



వాకాడు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: మండలం తూపిలిపాలెం మత్స్యకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సోమవారం ఫిష్ కాన్ డైరెక్టర్, టిడిపి నాయకుడు అప్పంగారి జైపాల్ అమరావతిలో బెస్త కార్పొరేషన్ చైర్మన్, బిసి సంక్షేమ మంత్రులను కలిశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ బెస్త, సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొమ్మన శ్రీధర్‌ను ఆయన కలిశారు. ప్రజా వేదికలో వినతి పత్రం సమర్పించారు. ఈ వేదికలోనే మంత్రి సవితమ్మ, బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మత్స్యకారుల సమస్యలను విన్నారు. మత్స్యకారుల సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించిగా, మరి కొన్ని సమస్యలను మంత్రి లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. మంత్రులకు చైర్మన్‌లకు టిడిపి నాయకుడు జైపాల్ ధన్యవాదాలు తెలిపారు.

## నర్మదేశ్వర మహాదేవునికి అభిషేకాలు



తొట్టంబేడు,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: మండలంలోని పెద్ద కన్నలి పంచాయతీలోని కొత్త కన్నలి గ్రామంలో సద్గురు దత్తాత్రేయ స్వామి మందిర నిర్మాణం సందర్భంగా విశేష పూజలు హోమాలను సోమవారం నిర్వహించారు. ఆలయ ఆవరణలోభారీ ఎత్తున హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు. రెండు రోజులుగా ఆలయావరణలో భారీ ఎత్తున ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. సద్గురు దత్తానంద్ మహరాజ్ సారథ్యంలో పూజా కార్యక్రమాలు ఏర్పాటుచేసారు. సోమవారం బ్రహ్మీ ముహూర్తంలో స్వామి వారికి పూజలు అభిషేకాలు జరిపారు.

## పురాతన ఆలయాలను వెలుగులోకి తేవడమే లక్ష్యం

**- శ్రీ మంత్ర రాజ్యపీఠం సింహయాజీ స్వామి**



భాకరాపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: వెనుకబడిన, పురాతన నిర్లక్ష్యానికి గురైన దేవాలయాలను వెలుగులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని శ్రీ మంత్ర రాజ్యపీఠం సింహయాజీ స్వామి తెలిపారు. తిరుమల సప్తగిరి ప్రదర్శనలో భాగంగా గత 15 నెలలుగా నిరంతరంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ యాత్రను అలిపిరి పాదాల వద్ద ప్రారంభించి, తిరిగి అదే అలిపిరి పాదాల చెంత ఘనంగా ముగించనున్నట్లు స్వామి పేర్కొన్నారు. సప్తగిరుల వైభవాన్ని భక్తులకు చేరవేయడం, ఆలయాల ప్రాధాన్యతను చాటిచెప్పడం యాత్ర ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. యాత్రలో భాగంగా ఈరోజు భక్తులతో కలిసి శ్రీ కొల్లాపూరమ్మ అమ్మవారి ఆలయంను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. సుమారు 300 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయం ప్రాంతీయంగా విశేష ఆధ్యాత్మిక ప్రాధాన్యతను కలిగి ఉందని వివరించారు. ఈ సందర్భంగా వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి గారి కుటుంబ సభ్యులు ప్రతి నెల యాత్రకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీరి కుటుంబ సభ్యులు సంవత్సరంలోసుమారు లక్ష మంది భక్తులకు పైగా నిరంతరంగా అన్నదాన సేవ అందించడం అభినందనీయమని స్వామి కొనియాడారు. సప్తగిరి యాత్ర ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని పురాతన దేవాలయాలను అభివృద్ధి చేసి, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే తమ సంకల్పమని శ్రీ మంత్ర రాజ్యపీఠం సింహయాజీ స్వామి స్పష్టం చేశారు. యాత్రలో భాగంగా విచ్చేసిన భక్తులకు శివప్రసాద్ రెడ్డి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

## వైభవంగా ప్రసన్న వెంకటేశ్వరునికి కల్యాణం



వడమాలపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: శ్రవణా నక్షత్ర శుభదినాన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి కల్యాణం అప్పలాయగుంట ఆలయంలో సోమవారం వైభవంగా నిర్వహించారు. సోమవారం వేకువ జామున సుప్రభాత సేవలో స్వామివారిని మేల్కొలిపి అర్చకులు నిత్యకైంకర్యాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులను దర్శనానికి అనుమతించారు. ఉదయం 11 గంటలకు శ్రీనివాసుడు, ఉభయదేవేరుల ఉత్సవ మూర్తులను కల్యాణమండపంలో కొలువు దీర్చారు. ఆలయ ప్రధాన అర్చకులు సూర్యకుమారా చార్యులు అగ్నిహోమం, వేదమంత్రాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ టీటీడీ లాంఛనాలతో స్వామివారి కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ శ్రీవారు శ్రీదేవి భూదేవి మెడలో మంగళ సూత్రధారణ చేశారు. కల్యాణోత్సవం టికెట్లు తీసుకున్న దంపతులు స్వామివారి కల్యాణాన్ని తనివితీరా తిలకించారు. కార్యక్రమంలో ఆలయ అధికారి వేణుగోపాల్, జూనియర్ అసిస్టెంట్ బాలాజీ, షరాబ్ రవీంద్ర, రమణాచార్యులు, వేద పండితులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదిదంపతుల కళ్యాణోత్సవం చూతము రారండి!

(శ్రీకాళహస్తి -ప్రభాతవార్త)



నేటి రాత్రి ఆదిదేవుని కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ ఉత్సవానికి కనీసం లక్షమందికి పైగా భక్తులు పాల్గొంటారని అంచనా. ఈ మేరకు ఇఒ బాపిరెడ్డి తన సిబ్బంది, అర్చకులతో స్థానిక సంప్రదాయం మేరకు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉభయదారులతో సమీక్షించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణం నేటి యువతకు మార్గదర్శకం, అవగాహనకు ఓ దిక్సూచి అని చెప్పవచ్చు.

**కళ్యాణోత్సవానికి బాల్యవివాహాల లొల్లి:**

అయితే గత కొన్నేళ్ళుగా బాల్యవివాహాల రభస కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ఆటంకంగా మారింది. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలు వ్యవసాయక ప్రధానమైనవి. పది సంవత్సరాలకు పూర్వం పరిస్థితులు పరిశీలిస్తే కేవలం నాలుగైదువందల వివాహాలు ఇక్కడ జరిగేవి. అంతకుముందు పరిశీలిస్తే దేవుడి పెళ్ళితో కొందరు ప్రేమికులు దొంగ

## నేడు కైలాసనాధుని కళ్యాణోత్సవం

పెళ్ళిళ్లు మొక్కులు కలిగిన వారుగాని నిరుపేదలు వివాహాలు జరుపుకునేవారు. సాంప్ర దాయ ముసుగులో ఎక్కడా పలువురు బాల్యవివాహాలను నిర్వహిస్తు న్నారన్న విమర్శలు చోటు చేసుకున్నాయి. వీటిని అరికట్టాల్సిన బాధ్యత పోలీసు, రెవెన్యూ యంత్రాంగాలదే అని మానవహక్కుల కమీషన్ కూడా అభిప్రాయపడింది. కైలాసనాధుని కళ్యాణోత్సవానికి ఈ బాల్య వివాహాలు జరుగకుండా భారీ ఎత్తున పోలీసులు మోహరిస్తున్నారు. వాస్తవంగా ప్రస్తుతం బాల్యవివాహాలు స్వామి అమ్మవార్ల కళ్యాణంతో కాదు గ్రామాల్లోని దేవాలయాల్లోనే జరుగుతున్నాయి. అక్కడ చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బుధవారం రాత్రి గురువారం ఉదయం స్వామి అమ్మవార్ల కళ్యాణానికి సన్నాహాలు చేస్తున్నారు.

## ధరించింది శివమాల స్వాముల క్రమశిక్షణా రాహిత్యం

**నంది వాహనాన్ని తీసుకునే ప్రయత్నం: జిల్లా ఎస్‌పి**



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: కొందరు ఆకతాయిలు శివమాల ధరించి ధార్మికతకు ఇబ్బంది కల్గించే కార్యక్రమాలకు పాల్పడితే పోలీసులు స్పందించటం తప్పా? అని జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు ప్రశ్నించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను శాంతి యుతంగా నిర్వహించి వచ్చిన ప్రతిభక్తునికి సుదర్శనంతోపాటు సత్వర దర్శనం కల్పించుటకు ప్రణాళికలు రూపొందించి ఆచరించామని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు మాట్లాడుతూ భక్తులపై క్రమ శిక్షణా చర్యలు సోషల్ మీడియాలో రావటం దురదృష్టకరమన్నారు. సోమవారం వేకువ జామున నందివాహన సేవకు సంబంధించిన వాస్తవాలను వక్రీకరించటం శోచనీయం అన్నారు. గతానుభవాల దృష్ట్యా స్వామి వారి వాహనాలను మోయు బోయిలకు ముందుగానే గుర్తించటానికి వీలుగా డ్రెస్ కోడ్ ఇవ్వటం జరిగిందన్నారు అయితే సోమవారం వేకువ జామున నంది ఉత్సవం ముగించుకొని ఆలయంలోనికి వచ్చే సమయంలో శివస్వామి మాల ధరించి క్రమశిక్షణారాహిత్యంతో నంది వాహనమును బలవంతంగా తీసుకునే ప్రయత్నం చేయగా ఒక వైపు వాలిపోయే పరిస్థితిలో అక్కడ ఉన్న భక్తులకు ఇబ్బంది కలిగే ప్రమాదం ఉన్నందువల్ల అక్కడ ఉన్నపోలీసు వారు సమయస్ఫూర్తితో వ్యవహరించి భక్తులకు ఇబ్బంది లేకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నట్లు ఎస్‌పి వివరించారు. సోమవారం వేకువ జామున అల్లర్లకు కారకులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్‌పి స్పష్టం చేసారు.

## ధూర్జటి కళా ప్రాంగణంలో నేడు

**17.02.2026 మంగళవారం: ఉదయం కామధేను: అధికార నంది వాహనాలు**
**రాత్రి: స్వామి అమ్మవార్ల కళ్యాణం: గజవాహనం: సింహవాహనం**
సాంస్కృతిక కార్యక్రమాల్లో నేడు

సాయంత్రం 6గం. సర్వాణి(శ్రీకాళహస్తి)భరతనాట్యం- 7గం. పుష్పం (తిరుపతి) కూచిపూడి
7.30గం. హరిప్రియ(నాగలాపురం)భరతనాట్యం- 8గం. ధనసార(శ్రీకాళహస్తి) కూచిపూడి
8.30 కేశవ (తిరుపతి) కూచిపూడి- 9.గం. సురభి (హైదరాబాదు) భక్త ప్రహ్లాద నాటకం
10గం. ప్రవళిక(శ్రీకాళహస్తి)భరతనాట్యం-10.30గం, మునిరాజ, తోషిత(శ్రీకాళహస్తి)కూచిపూడి
11గం. పి. రవికిరణ(శ్రీకాళహస్తి) సంగీతం - 11.30గం. దివ్యపావని(నెల్లూరు)భరతనాట్యం
12గం. కల్చరల్ అకడమి నారాయణరెడ్డిలచే హరిశ్చంద్రనాటకం- 1గం. శ్రీకాళహస్తి మండలం సూరావారిపల్లికి చెందిన గంగాధర నాట్యమండలి వారణాసి అడవిసీన్
2గం. ప్రకాశం రెడ్డి (తిరుపతి)హరిశ్చంద్రనాటకం

## నేడు టిటిడి,కాణిపాకంచే పట్టు వస్త్రాల బహూకరణ

(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో వివిధ దేవస్థానాలకు సంబంధించి పట్టు వస్త్రాలను అందించే మంచి సంప్రదాయం అమలు జరుగుతుంది. గతంలో టిటిడి చే పట్టు వస్త్రాలను అందించే వారు. కాలానుగుణంగా కాణిపాకం, విజయవాడ దుర్గామల్లేశ్వరాలయం నుంచి పట్టు వస్త్రాలను అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ఇప్పటికే ప్రభుత్వ లాంఛనాలతో స్వామి అమ్మవార్లకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పట్టు వస్త్రాలను బహూకరించగా అలాగే విజయవాడ దుర్గామల్లేశ్వరాలయం తరఫున ఛైర్మెన్ పట్టు వస్త్రాలను అందించారు. మంగళవారం ఉదయం కాణిపాకం నుంచి పట్టు వస్త్రాలను ధర్మకర్తల మండలి ఛైర్మెన్, ఇఒ అందించనున్నారు. కాగా మధ్యాహ్నం టిటిడి బోర్డు ఛైర్మెన్ వేదపండితులతో అందించనున్నారు.

## కన్నుల పండువగా ధ్వజావరోహణం



శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన టిటిడి పర్యవేక్షణలోని శ్రీదేవి,భూదేవి సమేత ప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు స్వామి ధ్వజారోహణతో ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. నిత్య కళ్యాణం పచ్చతోరణంలా ముస్తాబు చేసారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చక్కటి చలువ పందిళ్ళు ఏర్పాటు చేసారు. ధ్వజారోహణం సందర్భంగా ఆలయ అర్చకులు హోమాలను నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిదిన భక్తులు రాగా అర్చకులు రమణస్వామి, బాబుస్వామి, మధవ స్వామిలు సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. ఆలయ ఇన్స్పెక్టర్ సుధీర్ పర్యవేక్షణలో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా టిటిడి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. వచ్చిన భక్తులకు ప్రసాదాలను అందించారు.

## నందివాహనంపై పరశురామేశ్వరుని దివ్య దర్శనం



ఏర్పేడు,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన ఆనందవల్లి సమేత పరశురామేశ్వరుని ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి అమ్మవార్లును నందివాహనంపై ప్రతిష్టించి ఊరేగింపు జరిపారు. మొదటి సారి ఇక్కడ స్వామి అమ్మవార్లకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఆలయానికి ధర్మకర్తల మండలి నియమించిన తరువాత ధార్మిక కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. మొదటిసారి శివరాత్రిని బ్రహ్మోత్సవాలుగా నిర్వహిస్తున్నారు. ఆలయానికి వచ్చేభక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ఈ నేపథ్యంలో శివరాత్రి మహోత్సవాలకు చుట్టుపక్కల భక్తులనుంచే కాకుండా రేణిగుంట, తిరుపతి, శ్రీకాళహస్తి నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరౌతున్నారు. దాంతో ఉత్సవాల్లో జోష్ చోటు చేసుకుంటుంది. సోమవారం ఆలయంలో 'నందిసేవను' నిర్వహించారు. స్వామి అమ్మవార్లను కన్నులు మిరుమిట్లు కొల్పునట్లు ముస్తాబు చేసారు. నందివాహనంపై ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఛైర్మెన్ గిరినాయుడుతో పాటు ఇఒ రామచంద్రారెడ్డి, బోర్డు సభ్యులు హాజరయ్యారు.

## మొబైల్ వైద్య సేవల వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్



తిరుపతి కలెక్టరేట్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: సోమవారం ఉదయం తిరుపతి కలెక్టరేట్ ఆవరణంలో ఆస్టర్ నారాయణాద్రి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన మొబైల్ వైద్య సేవల వాహనాన్ని ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ ఫౌండర్ ఛైర్మన్ డా. ఆజాద్ మూఫెన్, డి ఆర్ ఓ నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెల్త్ కేర్ ఆన్ వీల్స్ అనేది మొట్టమొదటి సారిగా ఆంధ్ర రాష్ట్రంలో మొదలు పెట్టడం జరిగిందని, అందులో భాగంగా ఈరోజు తిరుపతి లో స్టార్ట్ చేయడం చాలా ఉపయోగకరమన్నారు. వీరు ప్రతిరోజు మొబైల్ సర్వీసెస్, హెల్త్ సర్వీసెస్ కొన్ని ప్రదేశాలలో నిర్వహిస్తారని, ఓ.పి, అవసరమైన రక్త పరీక్షలు చేస్తారన్నారు. ఈ మొబైల్ సర్వీస్‌ను తిరుపతిలో ప్రారంభించినందుకు ఆస్టర్ నారాయణాద్రి వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. గ్లోబల్ మొబైల్ మెడికల్ సర్వీసెస్ ఫ్లీట్‌లో ఇది 70వ యూనిట్‌గా చేరిందన్నారు. ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ ఫౌండర్ ఛైర్మన్ డా. ఆజాద్ మూఫెన్ మాట్లాడుతూ నాణ్యమైన ఆరోగ్య సేవలు అందరికీ చేరాలని తెలిపారు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా. శ్రీధర్ ముని మాట్లాడుతూ ఈ మొబైల్ మెడికల్ యూనిట్ ద్వారా నిర్వహించే మెడికల్ క్యాంప్‌లో వైటల్స్ చెకప్, రాండమ్ బ్లడ్ షుగర్, హిమోగ్లోబిన్, ఈసీజీ, పాప్ స్మియర్, కంటి పరీక్ష, డాక్టర్ కన్సల్టేషన్ అవసరమైన మందులు అందించబడతాయన్నారు. హెచ్ఓ బాలకృష్ణ నాయక్, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ప్రమోటర్ డా. సునంద కుమార్ రెడ్డి, చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ (సీఎంఎస్) డా. పి.ప్రతిమ, ఆస్టర్ ఇండియా హెడ్ సిఎస్ఆర్ రోహన్ ఫ్రాంకో తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈలో సత్తాచాటిన బి.వి.కే కళాశాల విద్యార్థులు



తిరుపతి విద్య, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త: ఎన్టీఏ విడదల చేసిన జేఈఈ మెయిన్స్ సెషన్1 ఫలితాలలో తిరుపతి అమరావతి ఐఐటీజేఈఈ అకాడమి విద్యార్థులు సత్తా చాటి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ బీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల నుంచి వంద మంది విద్యార్థులు 90పర్సెంటైల్ సాధించి విజయఢంగా మోగించారని తెలిపారు. ఇందులో 50 మంది విద్యార్థులు 95 పర్సెంటైల్ మార్కులు సాధించడం కళాశాలకు గర్వకారణమని కొనియాడారు. జాతీయ స్థాయిలో మా విద్యార్థులు శధర్ 99.95, జశ్వంత్ రెడ్డి 99.48, బాషిత యాదవ్ 99.47, హశ్విత 99.31, జీవన్ జశ్వంత్ 99.31, అవినాష్ రెడ్డి 98.88, ప్రణయ్ 98.60, అహ్మద్ షేక్ 98.58, రూపేష్ సాయి 98.50, మేఘన 98.48, ఈశ్వర్ 98.35, లక్ష్మీ ్మ శోభ 98.10, లోహిత్ సాయి 97.81, ప్రణవి 97.61 పర్సెంటైల్ సాధించారని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించి ప్రశంసల వర్షం కురిపించారు.

## కమనీయం ... కొండమల్లేశ్వరుని కళ్యాణ వేడుకలు



వెదురుకుప్పం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త : మండలంలోని డిఆర్ఎన్. కండిగ అరుణగిరి కొండపై వేలసిన కొండమల్లేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని సోమవారం వేడుకగా కళ్యాణం నిర్వహించారు. ఉదయం ఆలయంలో సుప్రభాత సేవ, వివిధ అభిషేకాలు నిర్వహించి స్వామి అమ్మవారి ఉత్సవ మూర్తులను కళ్యాణ వేదికకు తీసుకువచ్చి ప్రత్యేకంగా పట్టు వస్త్రలు, బంగారు ఆభరణాలు, పూలతో అలంకరించారు. పురోహితులు వేద మంత్రాలు, మంగళవాద్యల నడుమ వైభవంగా కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, పురోహితులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.